# నాలో నేను

"దేశిరాజు"

కొవ్వొత్తిదీపం వెలుగుతోంది. చిన్నగాలి, తలుపు సందులోనుండి మెడ తాకుతోంది. చిరుచెమట చల్లగా ఆరుతోంది. 'అరుంధతి' నక్షత్రం చూడాలనిపించింది. కాని ఎందుకో బాధపడ్డాను. చూడకుండా చూసేను అని చెప్పడానికి మనసు లంగరు వేసింది. అందుకే నేను అప్పుడప్పుడూ 'సులేఖ' తో వాదన పెంచేవాడ్ని.

పచ్చని పైరులు...తీయని రాగమూ...కదంబమూ...మెచ్చుకోతగ్గవి అని 'సు...' నాతో అంటే...సినిమాలు...పిప్పరమెంట్లు...ఆమ్లెట్లు...బ్రిడ్జి...మంచి వంటాను. అత్తమ్మల్ని చూసి... 'ఎప్పుడూ తగువేనా...మరోక పనిలేదూ' 'బావ ఎప్పుడూ అంతేనే' అని నామీద నేరం తోయడం... 'కాదత్తా... నేను పెళ్లిచేసూకోనూ అంటే ... పారిపోతుండట...' అని.

అంటే మరి రెండు రోజులవరకూ నాతో మాట్లాడేది కాదు. అంతకన్నా గడసువాడ్ని గోపాలపురం వెళ్లిపోయి 'ఏంగ్లో యిండియనును' పెళ్లి చేసుకుంటా...అని మరీ యిదిగా అనేవాడ్ని.

నేను ఇంటర్ చదివేరోజులు, 'సు...' బి. ఏ ప్యాసు అయింది. నన్ను చూస్తే వెర్రి...ఎందుకో పిచ్చిగా మాట్లాడేది... 'చదువు ప్రేమించుకునేందుకా......లేక సంస్కరణకా' అని అడుగుతే... 'Birth control సరిగా అమలులో పెట్టేందుకు,' అని కొంటెగా జబాబు యిచ్చేది... 'గొడ్రాళ్లు కుచేల సంతానం చూస్తే ఎలాగ వుంటుందో చెప్పు' అని అంటే.

'రాజును రాగం తీయమంటే'

'తీయగా ముద్దు పెట్టుకోవాలని వుంటుంది' అనీ అనడంతో గదిలోంచి వరండాలోకి పరుగెత్తేది.

అవాకరోజులు.

* * *

ఆరోజు తలచుకుంటే ఈ జీవితమే వృథా అనుకోవలసి వస్తుంది.

అంధకారంగా అంతటా వుంది... చిన్న చిన్న చినుకులు. మెరుపులు అక్కడక్కడా...'సు...' వూరువిడిచి వెళ్లిపోయింది 'వెళ్లిపోతూ' రాజూ మన జీవిత నాటకరంగంలో ఓ అధ్యాయం పూర్తి అయింది...దాన్ని మనం మరచిపోవాలి... ఇక మన జీవితాల్లో కలియలేం. కాని ఈ నాహృదయంలో సదా...నీ చిరునవ్వు జ్ఞాపకం వస్తూనే వుంటుంది...' జట్కా కదిలింది. చీకటిలో కలసిపోయింది.

* * *

రోజులు మారిపోయాయి. రాజకీయంగా దేశానికి గడ్డుదినాలు వచ్చేయి. స్వాతంత్రంవచ్చినా...శాంతి లేకపోయింది.

సుస్థిరమయిన బ్రతుక్కు వాచిపోవలసి వచ్చింది.

మత కలహాల్లో మాడిపోవలసి వచ్చింది. బ్రతుకు భారం అయిపోయింది.

అమ్మ తెల్లవారుజామునే లేపింది. తలంటుకోమని ... చికాకుగావుంది అన్నా పరధ్యాన్నంగా... 'శుభంగా లేవకుండా అదేమిట్రా' అంది. 'ఏమీలేదూ' అంటూ లేవక తప్పిందికాదు.

దీపావళి. మొన్న స్వాతంత్ర్యదినం జ్ఞాపకానికి వచ్చింది...

'సు...' లాహోరులో చనిపోయినట్టు తెలిసింది. కాందిశీకుల సహాయార్థం... నడుంకట్టింది...చీకటి వెలుగుల్లో ఆమె ప్రాణానికి అపాయం కలిగింది...అంతే ప్రభుత్వపు ప్రకటన.

నాకూ 'సు...' మధ్యజరిగిన లేఖలు, 'సు' బట్టలూ...సొమ్మూ...నాపేరన... దీపావళినాడు అందేయి. నాలో నేను... ఆరోజులు మరచిపోలేకుండా వున్నా...

'బాబు కాకరపూవొత్తు కాలుస్తాడుట...వీధిలోకి రండి' అని.

సుధ పిల్చింది......

కొవ్వొత్తి పూర్తిగా వెలిగి టేబిల్ మీద ముద్దగా వుంది...చల్లగాలి వేస్తోంది...'రెండో స్వాతంత్ర్యదినంగా అగుపించింది వీనిలో.'

'సులేఖ' ఈరోజువుంటే! నాలో నేను అనుకున్నా...




# ఆపరేషన్

అపాయము, ఇతర జబ్బులతర్వాత మీ కేశములు తప్పక రాలిపోవును. తటాలున సంభవించిన అదురు భయము, నీరసింపజేయు దీర్ఘవ్యాధులు ప్రసవముకూడ తమవంతు కేశనష్టమును కలిగించియే తీరును. ఒక్కొక్కపుడు కేశముల పాడవు తగ్గిపోవుట పట్టెపడుటకూడ తటస్థించును.

ఇప్పుడు మీరు కేశవర్ధినితో కేశములు రాలుట ఆపుకొనగల్గినప్పుడు మీ తల చర్మమును కేశహీనమై విరూపముగా ఎందుకుంచెదరు? జుట్టు రాలిపోవుట హానికరమైనది. మీ జబ్బురోజులలో కురులను కాపాడుకొనుటకు కేశవర్ధినియుండగా మీరు పోగొట్టుకొననవసరము లేదు. అమితముగా వెంట్రుకలు రాలినచోట గూడ కేశవర్ధిని నష్టమును తగ్గించును.

# కేశవర్ధిని

కురులను అందముగా పెంచి బలపర్చును.
నేడే మీ కురులకు కేశవర్ధిని వాడుడు.
కేశవర్థిని అ. 12. కేశవర్ధిని షాంపు అ. 12.
ప్యాకింగు పోస్టేజి అధికము.
వర్తకులందరివద్దను దొరకును లేక

సౌత్ ఇండియా కెమికల్స్
ఆర్. ఎస్. పురం, కోయంబత్తూరు.